క్లుప్తంగా

పెద్దమ్మ తల్లి జెండా ఆవిష్కరణ



జెండాను ఆవిష్కరించిన ముదిరాజ్ కులస్తులు

బాన్సువాడ : పట్టణంలోని పాత బాన్సువాడలో ఆదివారం పెద్దమ్మ తల్లి జెండాను ముదిరాజ్ కులస్తులు ఆవిష్కరించారు. పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గత ప్రభుత్వం హయాంలో రూ. 20 లక్షల నిధులను అప్పటి స్పీకర్, ప్రస్తుత వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి మంజూరు చేసి భూమి పూజ చేశారు. ప్రస్తుతం ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ముందు జెండాను ఆవిష్కరించారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొంకి విఠల్ అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గడుమల లింగం, నర్సగొండ, అర్చకులు ధనుంజయ్, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

టీయూసీఐ మహాసభల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కామారెడ్డి టౌన్ : ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) జిల్లా ప్రథమ మహాసభల వాల్ పోస్టర్లను ఆదివారం జిల్లా కేంద్రంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదిన జిల్లా కేంద్రంలో జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, రామకృష్ణ, దేవారం, రమేష్ పాల్గొన్నారు.

నోట్ బుక్కులు పంపిణీ



నోట్ బుక్కులు అందజేసిన పాస్టర్

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం స్థానిక పాస్టర్ కరుణాకర్ చిన్నారులకు నోట్ బుక్కులు, పెన్నులను అందజేశారు. 2025–26 విద్యాసంవత్సరానికి పాఠశాలల్లో విద్యను అభ్యసించనున్న చిన్నారుల చదువులపై ఏసు ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీలు ఎన్నిక



ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఆయా గ్రామాలకు కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. అయ్యపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా చల్ల చిన్న మల్లయ్య, సజ్జన్‌పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిష్టయ్య, ఎక్కపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలమొల్ల పోచయ్యలతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు కమిటీలు వేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

భిక్కనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బోయిని నారాయణ

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బోయిని నారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు సాయిబాబా ఆదివారం తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నారాయణ, ఉపాధ్యక్షుడిగా బేగరి మైసయ్య, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి మహేష్, కోశాధికారిగా మంగలి ఆగమయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరెడ్డి, వాసవి తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఏడో వార్డు అధ్యక్షుడి తొలగింపు

ఎల్లారెడ్డి: పట్టణంలోని ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుక్కల ప్రశాంత్‌ను పదవి నుంచి తొలగించినట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వినోద్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి రావడంతో ప్రశాంత్‌ను తొలగించినట్లు వినోద్ గౌడ్ తెలిపారు.

చేతి పంపునకు మరమ్మతులు

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలం నర్వ గ్రామ గేటు వద్ద ఉన్న చేతిపంపునకు ఆదివారం జీపీ అధికారులు మరమ్మతులు చేపట్టారు. తాగు నీటి కష్టాలు రాకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి బలరాముడు స్పందించారు. చేతిపంపు మరమ్మతుల కోసం మెకానిక్‌ను రప్పించి బాగు చేయించాడు.

యథేచ్ఛగా అటవీ భూముల కబ్జా

- కాటేపల్లితండాలో 150 ఎకరాలు సాగులోకి..
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



కాటేపల్లి తండా శివారులో సాగుభూమిగా మారిన అటవీ భూమి



కొత్తగా సాగులోకి తీసుకువచ్చిన అటవీ భూమి

పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండలంలోని కాటేపల్లి తండా శివారులో యథేచ్ఛగా గిరిజనులు అటవీ భూములు కబ్జా చేస్తున్నారని కాటేపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈవిషయమై అటవీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాటేపల్లి తండాశివారులోని సర్వేనంబర్ 275లో సుమారు 1100 ఎకరాల అటవీ భూమి ఉంది. ఇందులో నుంచి సుమారుగా 150 నుంచి రెండు వందల ఎకరాల అటవీ భూమి కబ్జాకు గురైందని కాటేపల్లి గ్రామస్తులు పేర్కొంటున్నారు. అటవీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చెట్లను కొట్టివేసి ట్రాక్టర్ల సహాయంతో చదును చేసి వందల ఎకరాల భూమిని కబ్జా చేస్తున్నారు. పశువులకు పశుగ్రాసం కూడా లేకుండా పోతుందని, అటవీ అధికారులు పట్టించుకోవాలని కాటేపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.



నరికి వేసిన చెట్లు

కబ్జా కాకుండా చూడాలి



రాత్రి సమయంలో అటవీ భూముల్లో చెట్లను నరికి ట్రాక్టర్ల సహాయంతో భూమిని చదును చేసి కబ్జాకు పాల్పడుతున్నారు. వర్షాలు కురుస్తుడటంతో కొందరు అటవీ భూములను కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అటవీ అధికారులు స్పందించి భూములు కబ్జాకు గురికాకుండా చూడాలి. –ఆషేమ్, కాటేపల్లి గ్రామస్తుడు

ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు



కాటేపల్లి తండా శివారులో వందల ఎకరాలు కబ్జాకు గురువుతుందని అటవీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేవడం లేదు. అటవీ అధికారుల డబ్బులు తీసుకోని సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. –మెయిదిన్ పటేల్, కాటేపల్లి గ్రామస్తుడు

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

అటవీ భూముల కబ్జా విషయం మాదృష్టికి రాలేదు. పెద్దకొడప్‌గల్, కాటేపల్లి తండాలోని అటవీ భూములను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. అటవీ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అటవీ భూములను కాపాడుతాం. – రవికుమార్, ఎఫ్ఆర్వో, పిట్లం

గ్రామదేవతలకు బోనాలు

జిల్లాలోని పలు చోట్ల గ్రామదేవతలకు ఆదివారం బోనాలు సమర్పించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.



టేక్రియాల్‌లో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు



వజ్జపల్లిలో ..

కామారెడ్డి రూరల్/ సదాశివనగర్/లింగంపేట/ నిజాంసాగర్/ఎల్లారెడ్డిరూరల్/నాగిరెడ్డిపేట : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్ గ్రామంలో ఆదివారం గ్రామస్తులందరు పెద్ద ఎత్తున బోనాల పండుగను చేశారు. గ్రామంలో ఇంటికి ఒకటి బోనం చొప్పున బోనాన్ని మహిళలు ఎత్తుకొని గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన గల పోచమ్మ ఆలయం వరకు తీసుకొని వెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వర్షాలు బాగా కురవాలని, పంటలు సమృద్ధిగా కురువాలని, గ్రామంలో అందరూ ఆరోగ్యంగా, సుఖ సంతోషంగా ఉండాలని అమ్మవారికి బోనాలతో మొక్కులు చెల్లించుకుంటామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సదాశివనగర్ మండలం మండలంలోని పద్మాజీవాడి, వజ్జపల్లి గ్రామాల్లో గ్రామ దేవతలకు బోనాలను ఘనంగా ఊరేగించారు. లింగంపేట మండలం బాయంపల్లి గ్రామంలో పెద్దమ్మ, ముత్యాల మ్మ, నల్లపోచమ్మ, కుంటమైసమ్మ దేవతలకు గ్రా మస్తులు బోనాలు తీశారు. ఈ సందర్భంగా ఇంటింటికి బోనాలు తీసుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూ నకాలతో వైభవంగా బోనాలు ఊరేగించారు. నిజాంసాగర్ మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో గ్రామ దేవతల పండుగను ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ఆదివారం బోనాల పండగను నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన చంద్రమౌళేశ్వర స్వామి ఆలయంలోని అమ్మవారితో పాటు గ్రామ దేవతలకు బోనాలతో శోభాయాత్ర నిర్వహించి బోనాలను సమర్పించారు.



బ్రాహ్మణపల్లిలో ..

నాగిరెడ్డిపేట మండలం తాండూర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారికి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివసత్తుల విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆయా గ్రామాల్లో గ్రామ దేవతలకు భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.



బాయంపల్లిలో ..



లక్ష్మాపూర్‌లో ..



తాండూర్‌లో...

అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనను ఘనంగా నిర్వహించాలి



భిక్కనూరులో సమావేశమైన యువకులు

భిక్కనూరు: స్థానిక జీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని యువకులు తీర్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని పద్మశాలి కల్యాణ మండపంలో యువకులు సమావేశమయ్యారు. ప్రజలందరి భాగస్వామ్యం, సాంస్కృతిక కార్యక్రమాల రూపకల్పన వంటి అంశాలపై చర్చించారు. సమావేశంలో అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు ఆకుల బాబు, జిల్లా నేతలు, దుబాషి నరేందర్, మండల అధ్యక్షుడు దుభాషి స్వామి, పట్టణాధ్యక్షుడు దుభాషి భాను, నేతలు కర్రోళ్ల రాజు, అఖిల్ నరేష్, రమేష్, పెంటయ్య, ద్యాగల కిరణ్‌లు పాల్గొన్నారు.

సంగంలో సండే ఆన్ సైకిల్



నస్రుల్లాబాద్ : మండలంలోని సంగం గ్రామంలో సండే ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్, మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు సునీల్ రాథోడ్ మాట్లాడుతూ జూన్ 3న అంతర్జాతీయ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరు సైకిల్ తొక్కాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత,చిన్నారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఈదురుగాలులకు ఇంటి పైకప్పు ధ్వంసం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండలంలో శనివారంరాత్రి వీచిన ఈదురుగాలులకు మండలంలోని చీనూర్ గ్రామంలో ఓ ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంసమైంది. ఆకస్మికంగా వీచిన ఈదురుగాలులకు గ్రామానికి చెందిన రాధ అనే మహిళకు సంబంధించిన నివాసపు ఇంటి పైనున్న సిమెంట్‌రేకులు ధ్వంసమయ్యాయి. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

బెస్ట్ అవైలబుల్ స్కీంలో దరఖాస్తు చేసుకోవాలి

బాన్సువాడ రూరల్: 2025–26 విద్యా సంవత్సరానికి గానూ బెస్ట్ అవైలబుల్ స్కీంలో ఒకటో,5వ తరగతిలో సీట్ల భర్తీకి ఎస్సీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి నాగేశ్వరరావు తెలిపారు. ఒకటో తరగతి డే స్కాలర్ విభాగంలో 70, 5వ తరగతి రెసిడెన్షియల్ విభాగంలో 42 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి, అర్హత గల విద్యార్థులు ఈనెల 16లోపు దరఖాస్తులను కామారెడ్డి జిల్లా ఎస్సీ సంక్షేమాధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. జిల్లాస్థాయి కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులను లాటరీ విధానంలో ఎంపిక చేస్తారన్నారు.

మైనారిటీ పాఠశాలలో అందుబాటులో సీట్లు

బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లంరోడ్డులో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాల, కళాశాలలో పరిమిత సంఖ్యలో మైనారిటీ కోటా సీట్లు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ ధనలక్ష్మి తెలిపారు. 5,6 తరగతులతో పాటు ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో సీట్లు కొన్ని సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు నేరుగా పాఠశాల, కళాశాలలో సంప్రదించాలన్నారు.

మహిళ కడుపులోంచి కంతి తొలగింపు

ఎల్లారెడ్డిరూరల్: కడుపునొప్పితో బాధపడుతున్న మహిళ కడుపులోంచి 6 కిలోల కంతిని తొలగించినట్లు వైద్యులు రవీంద్రమోహన్ ఆదివారం తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణంలోని ఓప్రైవేటు ఆస్పత్రిలో నిర్వహించిన సర్జరీలో జుక్కల్ మండలానికి చెందిన అనిత అనే మహిళ తీవ్రమైన కడుపునొప్పితో బాధ పడటంతో ఆమెకు ఆపరేషన్ చేసి 6 కిలోల కంతిని బయటకు తీసినట్లు వైద్యులు తెలిపారు. ఆపరేషన్ అనంతరం మహిళ ఆరోగ్యంగా ఉందని తెలిపారు.

మోడల్‌స్కూల్‌లో కిచెన్‌షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని గోపాల్‌పేట మోడల్‌స్కూల్‌లో కిచెన్‌షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం పాఠశాల ఆవరణలో కిచెన్‌షెడ్డు నిర్మించేందుకు ఉపాధిహామీ నిధుల నుంచి రూ.10లక్షలు మంజూరు చేసిందని వివరించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గాంధారి : గాంధారి మండలం ముదెల్లి గ్రామంలో రూ.15 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం మాజీ సర్పంచ్ మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిలు, నాయకులు దేశాని సాయిలు, వడ్డె రాజు, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో సబ్సిడీ జీలుగ విత్తనాలు

బాన్సువాడ రూరల్: మండలంలోని దేశాయిపేట్ సహకార సంఘంలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ఫయాజుల్లా తెలిపారు. భూసారం పెంచుకోవడానికి జీలుగ విత్తనాలు ఎంతగానో ఉపయోపడ్తాయని తెలిపారు.



కొమలంచలో మురికి కాలువ బ్రిడ్జిపై ఉన్న గుంత

ప్రమాదకరంగా గుంత

నేటి చిత్రం

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలం కొమలంచ గ్రామంలోని మైనారిటీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో గుంత ప్రమాదకరంగా ఉంది. మురికి కాలువపై ఉన్న వంతెన వద్ద గుంత ఏర్పడటంతో ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

– విఠల్‌గౌడ్, కొమలంచ

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

కామారెడ్డి : 94942 60200 | ఎల్లారెడ్డి : 97053 46576 | బాన్సువాడ : 94402 11363 | జుక్కల్ : 97053 46578

నరసింహుని ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టు వెంట్రుకలు,వాహన పూజలు, పుట్టు ఒల్లెలు నిర్వహించారు.

విరాళం..

ఆలయ అభివృద్ధి కోసం ముంబయికి చెందిన నర్సయ్య,విమల దంపతులు ఆదివారం రూ 5,555లు విరాళంగా అందజేశారు.ఈసందర్భంగా ఆలయ సిబ్బంది దాతలకు స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించి సన్మానించారు.కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈవో శ్రీధర్ రావు,జూనియర్ అసిస్టెంట్ సంతోష,అర్చకులు నరసింహచార్యులు శ్రీనివాసచార్యులు, పరందామ చార్యులు, సంజీవ చార్యులు ఉన్నారు.

రాజరాజేశ్వరాలయంలో విగ్రహాల ధాన్యాధివాసం

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట గ్రామశివారులోని చెనింగ రాజరాజేశ్వరాలయంలో ఆదివారం విగ్రహాలకు ధాన్యాధివాసం చేశారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శివుడు, నంది, గణపతి, పార్వతిమాత, సుబ్రహ్మణ్య స్వామి, నవగ్రహాలకు ధాన్యంలో ఉంచి పూజలు చేశారు. సోమవారం విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అన్నదానం చేశారు.

పలు చోట్ల నూతన కార్యవర్గాల ఎన్నిక

జిల్లాలోని పలు చోట్ల కులసంఘాల నూతన కార్యవర్గాలను, అభివృద్ధి కమిటీలను ఆదివారం ఎన్నుకున్నారు. ఎన్నికైనవారు సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

దేవునిపల్లి కురుమ యువజన సంఘం నూతన కార్యవర్గం



కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి కురుమ యువజన సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగల్ల స్వామి(లారా), కోశాధికారిగా దొడ్లె సంజీవ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా చెట్కూరి గంగారాజ్యం, మర్కంటి స్వామి, నాగల్ల రాజయ్య, ఒగ్గు నర్సింలు, దొడ్లె రమేష్, చిందం మల్లేష్, మచ్చ గంగాధర్, గండాల రవి, దర్శపు భాస్కర్, మిద్దెల నరేష్, దాకోల్ల మహిపాల్, నాగల్ల స్వామి(ధోని), దుమాల మల్లేష్, నాగల్ల రాజేందర్, నాగల్ల ప్రభాకర్, మినాయి నడిపి సాయిలు, మొగుళ్ల సురేందర్ తదితరులు ఎన్నికయ్యారు.

భూంపల్లిలో మున్నూరుకాపు సంఘం..



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని భూంపల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంగెం కాశీనాథ్, ఉపాధ్యక్షుడిగా శేఖర్, కోశాధికారిగా చంద్రం, ప్రధానకార్యదర్శిగా జీవన్, సలహాదారులుగా కాశయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన కాశీనాథ్ మాట్లాడుతూ...సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వివేకానంద కాలనీ ఆర్యవైశ్య సంఘం ..



వివేకానంద కాలనీలోని ఆర్యవైశ్యులు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణం వివేకానంద కాలనీ శ్రీవాసవీ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొమ్మ నారాయణ, కార్యదర్శిగా గందే యాదగిరి, కోశాధికారిగా పిప్పిరి సంతోష్‌లు ఎన్నికయ్యారు.

కోమట్‌పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక



కోమట్‌పల్లి గ్రామంలో సమావేశమైన పెద్దలు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని కోమట్‌పల్లి గ్రామ అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ ప్రజల సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా నెల్లూరి గంగారాం, ఉపాధ్యక్షుడు చాకలి అశోక్, క్యాషియర్ నాయిని బాలరాజు, కార్యదర్శి వెల్పుల నర్సింలు, కోశాధికారి చినాశి బాలులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ది స్నేహ ఏ ట్రూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ ..



కామారెడ్డి అర్బన్: ది స్నేహ ఏ ట్రూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గాన్ని రెండేళ్ల కాలానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి.వెంకటి, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వరప్రసాద్, కోశాధికారిగా మహదేవ్, ఉపాధ్యక్షులుగా ఏ.రాములు, డాక్టర్ బాలరాజు, సంయుక్త కార్యదర్శులుగా కూకట్ల నగేష్, టి.రాములు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గజవాడ శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా వంశీ ప్రతాప్‌గౌడ్, సలహాదారులుగా దామోదర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రమేష్‌బాబు, లక్ష్మినారాయణ, విద్యాదర్‌రెడ్డి, ఎంఏ నయీమ్‌లు ఎన్నికయ్యారు.